
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
సోమవారం 10 జూన్ 2024 పేజీలు 8



**నిజామాబాద్, జూన్ 9:** చిట్టీలో చేరి నాలుగు డబ్బులు వేసి పొదుపు చేసుకుందామంటే ఇప్పుడు అసలు డబ్బులకే ఎసరు వచ్చే పరిస్థితి ఏర్పడింది. కాగజ్‌నగర్ పట్టణంలో కొంతమంది.. లైసెన్సులు లేని చిట్టీవ్యాపారుల వద్ద చిట్టీలు వేసి మోసపోతున్నారు. చిట్టీ నిర్వాహకుడు చేతులెత్తేస్తే ఏమి చేయాలో తెలియక సభ్యులంతా భయాందోళన చెందున్నారు. వార్డుల్లో ఉన్న పలుకుబడి, కొన్ని సంవత్సరాలుగా చిట్టీలు నడుపుతున్నారన్న నమ్మకం కొద్ది వార్డులోని సభ్యులంతా చిట్టీలో చేరుతున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నప్పటికీ చిట్టీలు ఎత్తుకున్న వారికి సకాలంలో డబ్బులు చెల్లించక పోవటంతో తలకు మించిన భారమవుతుండటంతో లైసెన్సులు లేని చిట్టీ వ్యాపారులు ఏకంగా కోర్టు నుంచి ఐపీ తెచ్చుకుంటున్నారు. సభ్యులందరికి కోర్టు నుంచి నోటీసులు జారీ అవుతున్నాయి. అందరి పేర్లు బయట పడుతుండటంతో చేసేదీ ఏమీ లేక అంతా హైరానపడుతున్నారు. పట్టణంలో ఇప్పటికే నలుగురు వ్యక్తులు ఐపీ(దివాళా పిటీషన్)లు సమర్పించారు. ఇక అలాగే మరికొంత మంది కూడా ఇదే బాటలు పడుతున్నట్టు తెలియటంతో తమ డబ్బులు తమకు చెల్లించాలని సంబంధితవ్యక్తులపై రుణదాతలు ఒత్తిడి తెస్తు న్నారు.



# నిండా ముంచేస్తున్న.. 'చిట్' వ్యాపారులు

- మోసపోతున్న సభ్యులు - కోర్టు నుంచి తెచ్చుకుంటున్న ఐపీ
- నిస్సహాయ స్థితిలో బాధితులు - బయటికి చెప్పలేని పరిస్థితి
- ఫిర్యాదులు చెద్దామంటే అంతా అనధికారమే

రాష్ట్ర వ్యాప్తంగా మార్చిలో పోలీసులు లైసెన్సులు లేని చిట్టీ వ్యాపారులపై ఏకకాలంలో దాడులు నిర్వహించటంతో ఈ దందా ఇప్పుడు వెలుగు చూసింది. ఒక్కొక్కరి వద్ద లక్షల్లో డబ్బులు చెలామణి అవుతున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. చిట్టీలు వేసిన వారు భయాందోళనకు గురికావటంతో చిట్టీల వ్యాపారులు అంతా సర్దిచెప్పే ప్రయత్నాలు చేశారు. అయితే ఇదే అదనుగా కొందరు లైసెన్సులు లేని చిట్టీ వ్యాపారులు కోర్టును ఆశ్రయించి ఐపీలు తెచ్చుకున్నారు. దీంతో సభ్యులందరికీ నోటీసులు వచ్చాయి. చేసేదీ ఏమీ లేక అంతా లోలోనా ఆందోళన పడుతున్నారు. బయటికి చెప్పుకుంటే పరువు పోతుంది.., కోర్టులు, కేసులు ఎందుకని కొంతమంది వదిలేస్తున్నారు. మరికొందరు మాత్రం తమ డబ్బులు తమకు వచ్చేట్టు చూడాలని ప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణంలో పేరొందిన వ్యాపారి ఏకంగా రూ.4కోట్ల మేర చిటీలు నడిపి చేతులెత్తేశాడు. ఈ సంఘటన జరిగిన పక్షం రోజుల్లోనే మరోవ్యాపారి ఇదే బాటలోకి వెళ్లటం పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది. ఆరు సంవత్సరాల క్రితం కూడా కాగజ్‌నగర్ బాలాజీనగర్‌కు చెందిన ఓ మహిళ చిట్టీల పేరిట కోట్లు వసూలు చేసింది. అలాగే ఇదే బాలాజీనగర్‌కు మరో మహిళ కోట్ల రూపాయల చిట్టీలు వేసి అందరినీ బురిడీ కొట్టించి ఐపీ పెట్టి హైదరాబాద్‌కు టికానా మార్చింది.

# సాగులో విత్తన ఎంపికే ప్రధానం

## - మేలు రకంతో అధిక దిగుబడులు - నకిలీ విత్తనాలపై అప్రమత్తత అవసరం



**నిజామాబాద్, జూన్ 9**

వానాకాలం సీజన్ ప్రారంభమైంది. తొలకరి పలకరించడంతో పాటు నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో సాగుకు రైతులు ఉపక్రమిస్తున్నారు. పంటల సాగులో మేలైన విత్తనాలు ఎంపిక చేసుకోవడం ఎంతో ప్రధానం. కానీ తరచూ నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతూనే ఉన్నారు. పలు ప్రైవేట్ విత్తన కంపెనీలు ఆకర్షణీయ ప్యాకింగ్‌తో, నకిలీ లేబుళ్లతో రైతులను మోసం చేస్తున్నాయి. ఇటువంటి విత్తనాల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి. వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తీసుకొని నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి దిగుబడులు సాధించాలి.

**విత్తన సంచులపై వివరాలు**

విత్తన సంచులపై ఉన్న వివరాలను పూర్తిగా చదివిన తరువాతే వాటిని కొనుగోలు చేయాలి. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి. సంచులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధ్రువీకరణ సంస్థ పేరు, చిరునామా ఉండాలి. అలాగే విత్తన రకం, దాని జన్యు స్వచ్ఛతకు సంబంధించిన సమాచారం, లాట్ క్రమ సంఖ్య తదితర విషయాలు సమగ్రంగా ఉండాలి. విత్తన ఉత్పత్తిదారుడి పేరు, చిరునామాతో పాటు విత్తనాలను ఎప్పటివరకు వినియోగించుకోవచ్చో తెలిపే సమాచారం ఉండాలి. ట్యాగ్ ఇచ్చిన తేదీ వివరాలు సరిగా ఉన్నాయా లేదా అనే పరిశీలించి రైతులు కొనుగోలు చేయాలి.

**విత్తనోత్పత్తిజి**

మేలు రకం విత్తనాలను రైతులు కూడా ఉత్పత్తి చేసుకోవచ్చు. మంచి విత్తనం అంటే శుభ్రత, నాణ్యతతో పాటు బాగా మొలకెత్తే స్వభావం ఉండాలి. ప్రతీ రైతు తనకు తానే నాణ్యమైన విత్తనాలను తయారు చేసుకుంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందవచ్చు. పరిశోధనా సంస్థల్లో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యవేక్షణలో రూపొందించే బ్రీడర్ విత్తనం నుంచి ఫౌండేషన్ విత్తనాన్ని ఉత్పత్తి చేస్తారు. ఈ ఫౌండేషన్ విత్తనాల నుంచి సర్టిఫైడ్ విత్తనాలు ఉత్పత్తి అవుతాయి. రైతులు ఈ విత్తనాలనే వాడాల్సి ఉంటుంది. సర్టిఫైడ్ సీడ్స్ జన్యుపరంగా మంచి లక్షణాలు ఉంటాయి. మొలక శాతం ఎక్కువగా ఉంటుంది. రోగ కారకమైన శిలీంద్రాల బెడద ఉండదు. అలాంటి విత్తనాలతో పండించిన పంటల నుంచి విత్తనోత్పత్తి చేసుకొని పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు.

### వీఆర్ఏ నుండి రెగ్యులర్ ఉద్యోగంగా మారినందుకు

## కోటగిరి ఉమ్మడి మండల పాత్రికేయులకు సన్మానం



**కోటగిరి, జూన్ 9, ప్రజా జ్యోతి.:** కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలమైన వీఆర్ఏల నుండి ప్రమోషన్ పొంది రెగ్యులర్ ఉద్యోగాలుగా మారినందుకు కోటగిరి మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామం వెళ్లే దారిలో సైదరాజుల దర్గా షరీఫ్ వద్ద ఆదివారం వీఆర్ఏలు అందరూ కలిసి శుభ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మేము విఆర్ఎల అధ్యక్షులు షఫీ మాట్లాడుతూ మేము వీఆర్ఏలుగా పని చేసినప్పుడు సుమారు రెండు నెలల రోజులు వీఆర్ఏలకు రెగ్యులర్ చేయాలని ఇంక్రిమెంట్లు ప్రమోషన్లు ఇవ్వాలని ధర్నాలు నిర్వహించిన వాటిని ప్రతి ఒక్క విలేకరు సహాయ సహకారాలు చేసి పత్రికల్లో ప్రచారం



కావడంతో ఎన్నికల తర్వాత ఇప్పుడు మాకు రెగ్యులర్గా ఉద్యోగాలు రావడం పాత్రికేయుల ప్రమేయం ఎంతో ఉందని వారు అభిప్రాయపడ్డారు అందువల్ల ప్రభుత్వం స్పందించి మాకు వీఆర్ఏల నుండి ప్రమోషన్ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించినందుకు వీఆర్ఏల తరఫున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను ఈ సందర్భంగా ఉమ్మడి మండలంలో విలేకరులందరికీ వీఆర్ఏలు సమ్మె సమయంలో ప్రతి ఒక్క విలేకరి సహాయ సహకారాలు అందించినందుకు వారికి శాలువా, పూల మాలలతో సన్మానించి వెండి ఉంగరాన్ని బహుకరించారు ఈ కార్యక్రమంలో కోటగిరి ఉమ్మడి మండల వీఆర్ఏలు కోటగిరి ఉమ్మడి మండలాల విలేకరులు వడ్డే నర్సింలు, సుదీప్, పాకల గజేందర్, మోరే జీవన్ కుమార్, సమీర్, చిరుత దత్తు, కృష్ణ, సైదయ్య, బ్యాగరి రాములు, రాము, సాయిలు, అనిల్, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు

## స్టార్టర్, మోటర్ కేబుల్ చోరీకి గురవుతున్న వైనం

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 09 :** రెంజల్ మండలంలోని కోనేపల్లి గ్రామపంచాయతీ రెంజల్ మండలంలోని కూనేపల్లి మరియు కిషన్ తాండ శివారులలో ఉన్నటువంటి బోరు మోటార్ల వద్ద స్టార్టర్లను మరియు కేబుల్ వైర్లను రోజురోజుకు చివరికి గురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 15 రోజుల నుండి రెంజల్ మండలంలోని దండిగుట్ట, కళ్యాపూర్, వీర్నగుట్ట, శివారులోని కూనేపల్లి, కిసంతాండ పరిసర ప్రాంతాలలో బోరు మూటల వద్ద ఉన్నటువంటి కేబులను,



స్టార్టర్లను, ఫీజులను కూడా గుర్తుతెలియని దుండగులు దొంగలించడం జరుగుతుందని దీనిపై పోలీసులు ప్రత్యేకంగా నిఘ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. రైతుల కష్టాలను పట్టి ంచు కోకుండా దొంగతనాలకు పాల్ప డడం సరికాదని ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం స్పందించి దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఆమ్దాపూర్‌లో తీవ్ర త్రాగునీటి ఎద్దడి

## తాగునీటి సమస్యలతో గ్రామస్తుల అవస్థలు

**తాగునీటి సమస్యలు ఉండకూడదన్న ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు చేస్తున్న అధికారులు.**

**కార్యదర్శికి మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదు**

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 09 :-** బోధన్ మండలం ఆమ్దాపూర్ గ్రామంలో ఎండాకాలం వచ్చిందంటే త్రాగునీటి కటకట ఏర్పడుతుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గ్రామంలో ప్రస్తుతం మూడు వాటర్ ట్యాంక్ లు ఉన్నప్పటికీ గ్రామ ప్రజలకు తాగునీరు అందించే పరిస్థితి కనబడటం లేదని కాలనీ వాసులు. మొర పెట్టుకుంటున్నారు.గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారుల ప్రవర్తన మారడం లేదు.గ్రామంలో



మొత్తం మూడు వాటర్ ట్యాంక్ లు గలవు.ప్రస్తుతం 20 kL వాటర్ ట్యాంక్ నింపుతున్నప్పటికి గ్రామస్థులకు త్రాగునీరు అందడం లేదంటున్నారు.120 kL వాటర్ ట్యాంక్ లోకి మిషన్ భగీరథ లైన్ ఏర్పాటు చేసినప్పటికీ తక్కువ ప్రెషర్ రావడంతో అట్టి ట్యాంక్ నిండక త్రాగు నీరు రావడం లేదని గ్రామ ప్రజలు అంటున్నారు.60 %నో% వాటర్ ట్యాంకర్ ను మాత్రం అసలుకే నింపడం లేదని తెలిపారు. నీటి సమస్య గురించి గ్రామ పంచాయతీ కార్యదర్శి కి ఎన్నిమార్లు చెప్పిన పెడచెవున పెడుతున్నాడని,ఫోన్ చేసినా లేపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇకనైన సంబంధిత మండల అధికారులు స్పందించి గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అంటున్నారు.

## ఘనంగా మోడీ ప్రమాణ స్వీకార సంబరాలు



**సిరికొండ, జూన్ 9 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్:** మూడవసారి భారతదేశ ప్రధానమంత్రిగా మోడీ ప్రమాణస్వీకారం చేయడంతో అన్ని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు బూత్ అధ్యక్షులు మండల అధ్యక్షులు తదితరులు ఘనంగా సంబరాలు నిర్వహించారు ముందుగా టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు కార్యక్రమంలో మండల గ్రామ శక్తి బూత్ కేంద్రాల అధ్యక్షులు పాల్గొన్నారు

## భారత దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం దేశానికి గర్వకారణం.

**కోటగిరి , జూన్9, ప్రజా జ్యోతి.**



పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామ ంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి మూడో సారి ప్రధానిగా ప్రమాణ స్వీకారా చేయడం జరిగింది దేశంలోనే ఇక కొత్త రూపురేఖలు తీర్చనున్న ప్రధానమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి, మండల ఓబీసీ ఇంచార్జి, 28, బూత్ అధ్యక్షులు, డి మక్కయ్య , ఎం రాజు పటేల్ , కిరణ్ , గంగా దాస్, శ్రీనివాస్, విజేందర్ యాదవ్ , గోపి, సోషల్ మీడియా గంగా దాస్, తదితరులు పాల్గొన్నారు

## 2003- 04 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కోటగిరి, జూన్ 9, ప్రజాజ్యోతి.:**



పోతంగల్ హైస్కూల్ లో 2003-04 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపార విద్య స్థిరపడ్డ వారందరూ చిన్న నాడు చదువుకున్న పోతంగల్ పాఠశాలకు చేరుకుని కబుర్లు చెప్పుకున్నారు. యోగక్షేమాలు గూర్చి తెలుసుకున్నారు. ఉత్సాహంగా.. ఉల్లాసంగా ఆడారు..పాడారు. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గురువులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హున్సా ఆర్ఎంపీ డాక్టర్ మృతి

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 09 :-** సాలూర మండలం



హున్సా గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ గణపతి(40) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.గత కొన్ని సంవత్సరాలుగా హున్సా గ్రామంలో పేద ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నాడు.ఆయన మృతి పట్ల ఆదివారం బోధన్ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారు గ్రామానికి వెళ్లి పార్థివ దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి సంతాపం వ్యక్తం చేశారు.మృతుడికి ఒక పాప భార్య ఉన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు యాదాచారి,కారం స్వామి,సభ్యులు హన్మండ్లు,కిషన్,ఫయాజ్,శ్రీనివాస్, యాదవరావు, రియాజ్ తదితరులు ఉన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీ రావుకు ఘన నివాళులు



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 09 :** ఈనాడు సంస్థల అధినేత పాత్రికేయులకు ప్రాముఖ్యత ఇచ్చినటువంటి మహానీయుడు, అక్షర ఆయుధ పురుషుడు రామోజీరావు మరణించడం పాత్రికే లోకానికి తీరని చేదు అనుభవం అన్నారు. ఆదివారం రెంజల్ మండలంలోని సాటపూర్ చౌరస్తాలో రెంజల్ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన స్థాపించిన సామ్రాజ్యం మరియు పాత్రికేయులకు చేసినటువంటి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు నాగిరెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, కిరణ్, గంగాధర్, జలీల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుద్ర వెంచర్ అధినేత పళ్ళెం పాటి నవీన్ జన్మదిన వేడుకలు



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 09 :-** బోధన్ మండలం భవాని పెట్ గ్రామవాసి,రుద్ర కన్స్ట్రక్షన్ అధినేత పళ్ళెం పాటి నవీన్ జన్మదిన వేడుకలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్,యువజన మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యాగ్నేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ డీసీసీబీ డెరైక్టర్ పోశెట్టి, కొడాలి గోపి,శివరాం,ప్రసాద భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.